
లక్ష్మీభరత్‌రెడ్డి



# కావలెను!

సహృదయులకు, మానవతావాదులకు నమస్తే!

ఇది అడ్వర్టయిజ్‌మెంట్ కాదు, ఓ 'మనిషి ఆత్మకథ!'

జీవితం అందరికి అన్నీ ఇవ్వదు!

కొందరికి జీవితానికి సరిపడా బాధనిస్తుంది. మధ్యలోనే వెళ్లిపొమ్మంటుంది. అంతకు ముందు బాధలో జీవితాన్ని వెతుక్కో మంటుంది. కార్చినంత కన్నీటిని కోరని కానుకగా ఇస్తుంది. ఓపికున్నంతవరకు ఏడ్చే ఓర్పును తీర్పుగా ఇస్తూ తగినంత తీరుబడినిస్తుంది. బతుకు మీద భయం తెప్పిస్తుంది. ఆకలి రుచి చూపిస్తుంది. భయపెట్టి నన్ను జయించమని సవాల్ విసురుతుంది. తనో హిట్లరంటుంది. హాహాకారాలు చేస్తుంది. మరి కొందరికి నిండూ నూరేళ్ల ఆయుష్షునిస్తుంది. నిత్యం నవ్విస్తుంది. కవ్విస్తుంది. కష్టం లేదని బతుకు మీద ఇష్టాన్ని పెంచుతుంది.

మనుగడకు ఊహించని పూలపాన్పు వేస్తుంది. అందలం ఎక్కిస్తుంది, హాయి పల్లకినెక్కించి బాజాభజంత్రీలకు తోడునిస్తుంది. జల్సాలతో సరేనంటూ అధికారం ఇచ్చి అందలం ఎక్కిస్తుంది! జీవితానికి సరిపడేలా ఊరేగిస్తుంది. ఓహో ఉషోదయపు లేత కిరణాల పులకింత, పండు వెన్నెల పరవశాన్ని వశం చేసి, వహవ్వా అంటుంది.

నా జీవితం మాత్రం నా చిన్నతనంలో మొదటి తరగతికే వర్తిస్తుంది... అందుకు చెందింది కూడా! అందులో ఏ సందేహంలేదు... రాదు! ఇప్పటికీ ఆ అనుభవాలు గుర్తుకొస్తే, గుండె జ్ఞాపకాల గొయ్యిలో పడి క్షణం కొట్టుకోవడం మానేసి ఆపై తన పని తాను చేసుకుపోతోంది!

గుట్టుగా అదో జీవితం... మరచిపోని జ్ఞాపకం... చేదు అనుభవం. తీరని చింతన... అంతా కలగలిపిన కాక్ టెయిల్ డ్రింక్!

మా అమానాన్నలకు మేం ఇద్దరం మగపిల్లలం. నాకన్నా నాలుగేళ్ల చిన్నవాడు తమ్ముడు వినయ్. నా పేరు స్వరూప్.

స్వరూప్ అన్నది నా పేరుకే పరిమితం. శరీరం అంతా అవయవాల అయోమయం. దిబ్బముక్కు, వంకర మూతి, ఓ సొట్ట కాలు, ఓ చేతికి ఆరు వేళ్లు, అరనెత్తి వరకే పరిమితమైన జుట్టు, బొల్లిపెదాలు, కలగలిపి నాదోరూపం కాని రూపం!

నేను పుట్టాక అమ్మ పాలిచ్చిందో... లాలిచ్చిందో... సహించిందో... అసహ్యించుకుందో ఆ పైవాడికే ఎరుక!

అయితే ఊహ తెలిసినప్పటి నుంచి, నా జీవితం ఓ చిన్నపాటి గదిలో బందీగా మారింది!

క్షమించరాని నేరాలు, ఘోరాలు చేసిన వార్ని జైల్లో పెడతారు.

మరి నేనేం చేశానని... గది ఊచలు లెక్క పెట్టే శిక్ష వేశారు?

ఆ శిక్ష వేసింది సాక్షాత్తూ అమ్మానాన్నలు!

ఇంటికెవరైనా వస్తే నా గది కిటికీ, తలుపులూ మూసేస్తారు!

ఇంత అంగవైకల్యం ఉన్న కొడుకు తమ కొడుకేనని చెప్పుకునే ధైర్యం లేని పిరికివాళ్లు. సభ్యసమాజానికి భయపడి తలొంచే చేతకానివాళ్లు! బతికున్న శవంగా మార్చిన జన్మదాతలు, నా స్వేచ్ఛను హరించిన దోపిడిదొంగలు! తొమ్మిది నెలల గర్భం... 270 రోజులు తీపి బాధల్ని

ఎలా మరిచి పోయిందో తల్లి... ఆమె కంటి ముందున్న అమ్మోరు తల్లి!

000

నాకు అప్పుడే పన్నెండేళ్లు వచ్చాయంటే నమ్మలేకపోతున్నాను. ఎప్పుడు పుట్టానో తెలిస్తేగా? ఏ పుట్టిన రోజూ జరుపుకోలేదుగా! ఆ సంబరం, సంతోషం ఎలా ఉంటాయో. తమ్ముడు వినయ్ పుట్టిన రోజు వేడుకల్ని నా గదిలో కిటికీ లోనుంచి చూసిగానీ తెలుసుకోలేని దుస్థితి!

పాపం తమ్ముడు! ఎప్పుడూ అమ్మా నాన్నలతో గొడవే!

'ఎందుకు అన్నయ్యనలా బంధించారు? వదలండి. మేం ఇద్దరం కలిసి ఆడుకోవాలి' అన్న వాడి తాపత్రయపు కోరికకు బహుమానంగా 'ఏం వెగలబోసుకుని పుట్టాడని దరిద్రపు వెధవ. వెధవని పుట్టగానే చంపేసుంటే ఎంతో బాగుండేది' అంటూ అమ్మానాన్నల ఏకతాళం. అందుకు కేంద్రబిందువైన నేను, ఎంతగా బాధపడేవాడినో ఎంతలా క్రుంగిపోయేవాడినో నాకు మాత్రమే తెలుసు!

ఊహకందని బాధది... గుండె కోతది!

అండమాన్-నికోబార్ దీవుల్లో క్షమించరాని నేరం చేసినవారికి పెట్టే తిండిలా... వేళకు మాత్రం నా గది తలుపు తెరుచుకుని, యూజ్ అండ్ త్రో ప్లాస్టిక్ ట్రేలో ఇంత అన్నం నా ముందు కొచ్చేది. ఆ పై చటుక్కున తలుపు వేసేవారు, ఎక్కడ పారిపోతానో అన్న భయంతో.

వారానికి ఓ సారే స్నానం, ఆ పై బట్టల మార్పునూ.

ఇక అనారోగ్యం బారిన పడితే, మెడికల్ షాపుల వారిచ్చే మందులే శరణ్యం. డాక్టర్ని తీసుకొస్తే నా పరిస్థితి, వారి హోదాలకు భంగం కలుగుతుందనే భయం.

ఇలా గడిచిపోయాయి బాల్యం తాలూకు భయంకరమైన రోజులు.

ఈ ప్రపంచంలో ఎవర్ని అడిగినా బాల్యం తిరిగొస్తేనే బాగుంటుంది... ఆ తీపి రోజులు తిరిగి చూస్తే భలేగుంటుంది అంటారు.

అందుకేనేమో ఓ గజల్ గాయకుడు సెలవిచ్చారు... నాకున్నదంతా నీకే ఇచ్చేస్తా భగవాన్ కానీ... కానీ... నా బాల్యం తిరిగిచ్చేసేయ్' అన్నారు.

'నాకైతే ఆ బాల్యం వద్దు. దానికి బదులు తక్షణం మరణం ఇవ్వు' అనే కోరుకుంటాను. గుండెను పిండి పిప్పి చేసే ఆ బాల్యం జ్ఞాపకాల్ని మిక్సీలో వేసి లిక్విఫైగా గ్రైండ్ చేస్తే... ఆపై వచ్చే ఆ నురగను అడిగినా చెప్తాయి నా బాధను!

000

ఎప్పుడూ కొంత సేపే తెరుచుకునే నా బందిఖానా గది తలుపులు తెరువబడి ఎంత సేపైనా మూసుకోక పోవడంతో నేనేం భయపడలేదు. కానీ... ఎన్నో రోజులుగా ఏళ్లుగా చూడని ఆ వెలుగుకే భయపడ్డాను!

అంతే కదా మిత్రమా... చీకటి అలవాటైన కళ్లకు, స్వచ్ఛమైన వెలుగు చిత్రవిచిత్రమే!

ఏం జరగబోతోందీ మాత్రం తెలీదు. అందుకే బిక్కుబిక్కుమంటూ భయంగా ఓ మూలగా జరిగి కూర్చున్నాను సన్నగా వణుకుతూ.

ఎపుడో అపుడు... ఎవరో ఒకరు... అన్నట్టుగా... ఎప్పుడు చూశానో తెలీదు కాని, అమ్మానాన్నలు నవ్వుతూ నా ముందు కనిపించారు.

భారీవర్షానికి తలొంచి తెగిన చెరువులోని నీరులా... ఓ అగ్నిపర్వతం బద్దలైతే ఉబుక్కున ఎగసిపడే లావాలా, ఎగిసి... ఎగిసి అమ్మానాన్నల్ని హత్తుకుని ఏడ్వాలనిపించింది.

నా ఏడుపులోని అర్థం, పరమార్థం తెలపాలనే ఉన్న ఉద్వేగం... నాలో! అంతకు మించిన ఆనందం... ఓ వైపు దొరకని దొంగలా దాక్కున్న కసి, ద్వేషం పక్క తోవ పట్టాయి. మరో అడుగులో నేను వారిని సమీపిస్తున్న తరుణంలో, వారే ఆపారు నన్ను.

"ఆగు స్వరూప్. ఇన్నాళ్లూ నిన్ను దూరం చేసుకుని మేం తప్పే చేశాం. అందుకు క్షమాపణగా నీ తమ్ముడితో పాటు మనమంతా తీర్థయాత్రకు వెళ్తున్నాం. ముందుగా అన్నవరానికి. మరో రెండు గంటల్లో ప్రయాణం" అన్నారు వారు.

ఆనందం ఆచూకీ కోసం వెతికి... వెతికి వేసారి చివరి చిరునామా కనుగొన్నవాడిలా ఎగిరి గంతేశాను.

మా ప్రయాణం ప్రారంభమైంది.

అమ్మానాన్నలు ఎదురు సీట్లో... పక్క పక్కగా కూర్చోగా... నేనూ నా తమ్ముడూ ఆ వెనక సీట్లో!

తనివితీరా తమ్ముడితో మాట్లాడాను.

చిన్నవాడైనా అతని వొడిలోనే పడుకుని నిద్రపోయాను.

దొరక్క దొరక్క దొరికిన దొంగలా... ఆ సుఖనిద్ర చాలు... ఆ క్షణంలో మరణించడానికైనా సరే సిద్ధం!

000

అర్ధరాత్రి 12 గంటల సమయం.

మేం ఎక్కిన బస్సు కాకినాడలో ఆగింది.

ఎప్పుడూ ప్రయాణం ఎరుగని నాకు, ఆ అనుభూతి తెలిని స్వర్గంలో విహరిస్తున్నట్లుగా అనిపించింది.

'ఓ పదేను నిముషాలు బస్సు ఇక్కడ ఆగుతుంది. టీ, కాఫీలు తాగాలనుకునేవారు తాగొచ్చు' అన్న కండక్టర్ అనౌన్స్‌మెంటులో మేమందరం బస్సు దిగి క్యాంటీన్‌లో టీ. కాఫీలు తాగాం.

అది పూర్తయ్యాక... నాన్న అమ్మ చెవిలో ఏది ఊది, నన్ను మాత్రం దూరంగా తీసుకెళ్లి బస్ స్టాండులోని చివరి ప్లాట్‌ఫారంపై కూర్చో బెట్టి, "చూడు స్వరూప్, నువ్విక్కడే ఉండు. అయిదు నిముషాల తర్వాత తిరిగొచ్చి నిన్ను తీసుకెళ్తాను' అనేసి వెళ్లిపోయాడు.

అంతే, మళ్లీ రాలేదు నాన్న!

చూచి చూచి ఏడ్చి ఏడ్చి ఎప్పుడు నిద్రపోయానో తెలీదు.

పాపం ఈ పిల్లవాడ్ని లేపేందుకు ఎవరూ లేరేమో? అనుకున్నాడో ఏమో, తన వాడి వేడి కిరణాలతో నిద్రలేపాడు సూరీడు.

కళ్లు నులుముకుంటూ లేచాను.

చుట్టూతా జ ప్రవాహం, బస్సుల హోరన్ల రణగొణధ్వనులు!

'అమ్మా... నాన్నా... అంటూ బిగ్గరగా అరచాను.

జవాబు మాత్రం (రా) లేదు... ఎక్కడొస్తుంది జవాబు? అసలు వాళ్లు అక్కడ ఉంటేగా?

అప్పుడర్థమైంది నాకు. అందరూ నన్ను వదిలి వెళ్లిపోయారని!

ఆకలిగా ఉంది... ఆపై నీరసంగానూ ఉంది... అంతకు మించి దిగులు తోడుగా ఉంది.

ఏడ్వాలనిపించకున్నా ఏడ్చేశాను.

కానీ ఓదార్చే దిక్కెవరూ?

మధ్యాహ్నం అయింది. ఆకలి తెల్లవారు జామున కూసే కోడిలా అదే పనిగా కేకేస్తోంది.

కడుపులో ప్రేగులు గుర్రు గుర్రుమంటూ గోల చేస్తున్నాయి.

అసలైన ఆకలి అనుభవంలోని కొచ్చింది.

ప్లాట్‌ఫారం అంతా కలియదిరిగాను.

క్యాంటీన్ వెనుక భాగాన పడి ఉన్న ఎంగిలాకులే నా ఆకలిని తీర్చాయి.

అలా... అలా... అయిదు రోజులు గడిచిపోయాయి.

నా జీవితం బస్ స్టాండు నుంచి బయటపడి రోడెక్కింది.

భిక్షాటన అక్కున చేర్చుకుంది!

000

మరో పది రోజుల తర్వాత...

కాకినాడలోని బాలానగర్ చెరువు జంక్షన్లో నేను.

అప్పుడే అక్కడికి చేరుకున్న సినిమా యూనిట్ ఓ ప్రముఖ హీరోతో సినిమా షూటింగ్ పని ప్రారంభించింది.

నాకవేమీ పట్టలేదు... అందుకే ఆ జంక్షన్లో ఓ మూలకే పరిమితమై పోయాను!

**ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధం- ఎ.వి.కె.ఎఫ్. (అమెరికా) కలిసి నిర్వహించిన దీపావళి కథల పోటీలో సాధారణప్రచురణకు స్వీకరించిన కథ**

# నత్కీరుణ్ణి స్మరిద్దాం!

శ్రీకాళహస్తిమాహాత్మ్యంలో నత్కీరుడనే కవి కథ వస్తుంది. ఈ నత్కీరుడు రాజాస్థానంలో కవి. ఆ రాజు సత్కవితాప్రియుడు. ఒకానొకప్పుడు ఆ రాజ్యంలో కరవు ఏర్పడుతుంది. ప్రజలు ఆకలితో నకనకలాడుతున్నారు. ఒక శివాలయంలో పూజారి పేదవాడు. అతనికీ కరవే.

కవితాప్రియుడైన రాజు దగ్గరకు ఎవరైనా వెళ్లి, మంచి పద్యం వినిపిస్తే ఉదారంగా ధనం ఇచ్చేవాడు. ఈ పూజారికి ఆశ కలిగింది. తానేమో కవిత్వం వ్రాయలేడు. అతడు తాను నిత్యం పూజించే శివుణ్ని అడిగాడు, ఒక పద్యం వ్రాసివ్వమని. శివుడు వ్రాసి ఇచ్చాడు ఒక పద్యాన్ని. ఒకానొక స్త్రీ కేశపాశం సహజ గంధబంధురమని వర్ణన, ఆ పద్యంలోని సారం. ఆ అర్చకుడు, శివుని మీద నమ్మకంలో ఆ పద్యాన్ని రాజుకు వినిపించాడు. అంతే. సభలో ఉన్న నత్కీరుడు ఆ పద్యంలో దోషం ఉన్నదనీ, స్త్రీకేశపాశం సుగంధతైలాదులచే పరిమళ భరితం కావలసిందే కాని, సహజంగా గంధబంధురం కాదని, ఆ కవిత్వంలో అనౌచిత్యం ఉందని ఆక్షేపించాడు. అమాయకుడైన ఆ శివార్చకుడు ఆశాభంగం, అవమానం పొంది తిరిగి పోయి, పద్యం వ్రాసిన శివునికే జరిగిన సన్నివేశం వివరించాడు. దానితో శివునికి కోపం వచ్చి, "ఈ రాజన్యుని మీద నే కవిత సాహిత్యస్ఫురన్మాధురీసారప్రక్రియ జెప్పి పంపటం" ఎవరో నత్కీరుడు ఆక్షేపించాడట. దానిలో దోషం ఏమిటి అలంకారమా రసమా తెల్పి చెప్పమని వివాదానికి దిగాడు.

నత్కీరుడు తన ఆక్షేపణ మళ్లీ చెప్పాడు. శివుడు, పార్వతీదేవి కేశపాశాన్ని చూపి అది సహజగంధబంధురమేనని నిరూపించబోయాడు. ఆమె దివ్యస్త్రీ విశేషం. సామాన్యమానవలోకంలో ఇదేమీ చెల్లదు కవిత్వం లోకాన్ని విడిచిపెట్టి ప్రవర్తించదు. లోకమ్ము వీడి రసమ్ము లేదు. మొదలైన భావం వివరించి చెప్పాడు.

శివునికి కోపం వచ్చింది. నుదుటి కన్ను చూపబోయినాడు. నత్కీరుడు నుదుటినే కాదు, తల చుట్టూ కన్నులు మొలిచి చూపినా తప్పు తప్పే అన్నాడు. తరువాత కథంతా వేరు. భక్తి మహిమా విస్తారం. మా పాఠశాల అధ్యాపకులు శ్రీ విశ్వనాథ వెంకటేశ్వరులు ఒకసారి కథ చెప్పి, విమర్శకుడు ఎట్లా స్వతంత్రంగా ఉంటాడో, సాహిత్యేతరమైన ఓ ఒత్తిడికీ లొంగకుండా ఉంటాడో, నత్కీరుని పాత్ర ఈ ధర్మాన్ని ఎట్లా నిరూపించిందో, విస్తృతంగా వ్యాఖ్యానించి చెప్పారు.



నత్రికుని గాథ కావ్యాన్ని అంచనా వేసే సందర్భంలో, దాని వెనక ఉన్న రచయిత అతని పలుకుబడి, అతని స్థాయి, ఎప్పటికీ ప్రాధాన్యం వహించవని విమర్శకుని ప్రమాణం. కావ్యానుభవం మాత్రమే కాక మరేదీ ఎంత ముఖ్యమైనదైనా అది ప్రధానం కాదని నిరూపించటం.

రచన, పరాత్పరుడైన సదాశివునిది. సాక్ష్యం పరాత్పరియైన పార్వతీదేవి కేశపాశం. ఇదంతా దివ్యానుభవసంబంధమైంది. ఇక్కడ ఈ అనుభవానికి లోకంలో, జీవితంలో పునాదులు లేవు. కావ్యానుభవం లోకానుగతమైంది. మనఃపరిమితుల లోనిది. విభావాదులన్నీ లోకం లోనివే. ఒకానొక సందర్భంలో కావ్యవస్తువు దివ్యమైనా, నాయికానాయకులు దివ్యులైనప్పుడు కూడా, సాత్త్విక సంచారిభావాలు జగదనుభవపరిమితులను దాటి ప్రవర్తించవు.

రుక్మిణీకల్యాణంలో 'ఘనుడా భూసురుడేగెనో మొదలైన రుక్మిణీదేవి విచారణమంతా, సామాన్యలౌకికస్త్రీలు పొందే ఆవేదనయే. కథాప్రారంభంలో చెప్పినట్టుగా ఆమె రమాభగవత్యంశభవయైనా, ఇక్కడ విదర్భరాజకన్యకయే. ఇంకా కుమారసంభవంలో, పార్వతీదేవి కపటవటువును తిరస్కరించి వెళ్లిపోయేటప్పుడు, అతని శివరూపం చూసినప్పుడు కూడా, ఆమెలోని సందిగ్ధస్థితిని, 'శైలాధిరాజతనయా న యయౌ న తస్థౌ' అన్న వర్ణనలో, మానుషీలక్షణమే కానవస్తుంది.

భాగవతంలో గజేంద్రమోక్షం ఘట్టంలో మహావిష్ణువు సిరికిం

---

అతను నన్నెప్పుడు చూశాడో, ఎలా చూశాడో తెలీదు కాని, దాదాపు రెండు గంటల తర్వాత, 'బాబూ...నీ పేరేమిటి?' అన్న అతని ప్రశ్నతో ఉలిక్కిపడి 'స్వరూప్!' చెప్పాను

'చక్కని పేరు'' అంటూ నా శరీరాన్ని పరిశీలించాడతను. ఆ తర్వాత తనే, 'చూడు బాబూ! మేం ఓ ఫేమస్ హీరోతో ఫిలిం చేస్తున్నాం! అందులో హీరో చిన్నతనంలోనే అంగవైకల్యం కలవాడు. అలాంటి ఆ చిన్ననాటి హీరో పాత్రకు నువ్వు చక్కగా సరిపోతావ్, మరి నువ్వు నటిస్తావా? తిన్నంత తిండి, చక్కటి బట్టలతో పాటు కొంత డబ్బు కూడా ఇస్తాం!' అంటూ చెప్పాడు.

అతనన్న ఆ మాటల్లో నాకర్థమైంది ఒకటే 'తిన్నంత తిండి!' అందుకే తలూపాను.

అప్పట్నుంచి నేను వారి అధీనంలోనే ఉండటం జరిగింది.

నా వంతు పాత్ర షూటింగ్ ప్రారంభమైంది.

'స్వరూప్... ఈ పాత్రలో నీకు మాటలుండవ్... అందుచేత భయపడాల్సిన అవసరం లేదు. ఇది సినిమా షూటింగన్న మాట మర్చిపో! మామూలుగా నువ్వు ఎలా నడుస్తావో. ఎలా నవ్వుతావో, ఏడుస్తావో... అలా చేస్తే చాలు! ఓ పదినిముషాల పాత్ర నీది, అదీ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్‌తో!' అన్నారు డైరెక్టర్.

వారు వివరించినట్లుగానే చేశాను.

ఏ బిడ్డైనా అమ్మ గర్భం నుంచి వెలుగులోకి వచ్చేది తొమ్మిది నెలల తరువాతే. నా సినిమా కూడా షూటింగ్ పూర్తయిన తర్వాత తొమ్మిది నెలలకే బయటకు రావడం జరిగింది. విజయఢంకాను మ్రోగించింది.

ఎక్కడ చూసిన ఒకటే మాట! 'ఆ చిన్నప్పటి హీరో పాత్ర సినిమాకే హై లైట్.. అమ్మో... అమ్మో...ఏం యాక్షనూ....!' అంటూ సినిమా ప్రపంచం మోసేసింది నన్ను.

అది నా జీవనప్రస్థానంలో మైలు రాయి. ఓ వెలుగు... మలుపు... ఓ కంటి తుడుపు...అప్పటి వరకు అలసిన మనసుకు ఓ అమృత బిందువు. ఓ నిరాశానిస్పృహలకు అదో మంగళం... నా భవిష్యత్తుకు ఊహించని పునాది. ముగిసిందో శకం... ప్రారంభమైందో బతుకు